విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 23 ఆగస్టు 2025 | 8 పేజీలు

అధిక టన్నేజీతో బెంబేలు

- తరచూ రోడ్డు ప్రమాదాలు..
- మామూళ్ల మత్తులో ప్రభుత్వ శాఖలు..
- ఒక్కో వాహనం నుండి నెలకు రూ. 10 వేలు
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు యోచన..

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని రాయలసీమ ధర్మల్ విద్యుత్ కేంద్రం (ఆర్టిపిపి) నుండి బయటి ప్రాంతాలకు నిత్యం ఫ్లయాస్ బూడిదను భారీ వాహనాల ద్వారా తరలిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే నిబంధనలకు విరుద్ధంగా ఈ వాహనాలు అధిక టన్నేజీతో ఫ్లయాస్ ను రవాణా చేయడం జరుగుతోంది. ఫలితంగా అనేక రోడ్డు ప్రమాదాలతో పాటు ప్రధాన రహదారులు ధ్వంసం అవుతున్నాయి. ఈ వాహనాలు బూడిద రవాణా సమయంలో రోడ్లపై వెదజల్లబడుతున్న లయన్స్ కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంత వాసులు పలు దఫాలు ఎర్రగుంట్ల, కలమల్ల పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఉదంతాలు ఉన్నాయి. ఇంకొందరు నేరుగా జిల్లా ఎస్పికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కూడా ఫిర్యాదులు చేయడం జరిగింది. అయినప్పటికీ అధిక టన్నేజీ రవాణా తంతు ఆగలేదు. ఈ అంశంలో లోతుగా పరిశీలిస్తే.. రెండు ప్రభుత్వ ప్రధాన శాఖల అధికారుల అవినీతి కారణంగానే ఈ వ్యవహారం సజావుగా కొనసాగుతోందని పలువురు గుర్తు చేస్తున్నారు. బూడిద రవాణాకు సంబంధించి టిప్పర్లు, పెద్ద ట్యాంకర్లు నిబంధనలకు విరుద్ధంగా 10 నుంచి 15 బల్కర్లు 15 నుంచి 20 టన్నుల మేర అధికముగా నింపుకొని రవాణా చేస్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తాయి.

..మిగతా 2లో

ఎంపిఈఓ చేతివాటం.!

- రూ 1.20 లక్షలు స్వాహా..
- పోలీసులకు ఉన్నతాధికారుల ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం మండల వ్యవసాయ శాఖలో ఎంపిఈఓగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి చేతివాటం ప్రదర్శించి రూ.1.20 లక్షలు స్వాహా చేసిన ఘటనకు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పల్లె సచివాలయం పరిధిలోని రైతులకు 10 టన్నుల ఎరువులు విక్రయించి తద్వారా వచ్చిన సొమ్మును ప్రభుత్వానికి జమ చేయకుండా సొంతానికి వాడుకున్నట్లు గుర్తించిన ఉన్నతాధికారులు అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింహారెడ్డిని వివరణ కోరగా నిధులు సొంతానికి వాడుకున్న విషయం వాస్తవమేనని దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు కూడా చేశామని స్పష్టం చేశారు. అతని వద్ద నుండి సొమ్మును రికవరీ చేస్తామని పేర్కొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు సబ్సిడీతో అందిస్తాం

- ఖరీఫ్ సీజన్లో విడతలవారీగా రైతులకు అందుబాటులో
- జిల్లా కలెక్టర్, చెరుకూరి శ్రీధర్

2లో

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ డిఆర్ఓ మధుసూదన్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

..మిగతా 2లో

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కలెక్టర్

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా మూడవ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహించి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పారదర్శకంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగులు తమ బాధ్యతలను గుర్తించి మరింత సమర్థవంతంగా పనులు చేయాలని ఆయన ఆదేశించారు. వేతనాల చెల్లింపు, బదిలీలకు సంబంధించిన అర్జీలే ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. అన్ని సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖాధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని, ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ మండలాల నుండి ఐదుగురు విఆర్ఓ లు డిప్యూటేషన్ నిమిత్తం దరఖాస్తు చేయగా, కలెక్టర్ అంగీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిఆర్ఓకు ఆదేశాలు జారీ చేశారు. వివిధ కారణాలతో సస్పెండ్ అయిన నలుగురు ఉద్యోగులను రీ-ఇన్షియేషన్ చేసేందుకు ఫైల్ సర్క్యులేట్ చేయాలని డిఆర్ఓను ఆదేశించారు. ఉద్యోగులు సమర్థవంతంగా పని చేస్తేనే పరిపాలన బలోపేతం అవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత మెరుగైన రీతిలో చేరుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 20 మంది ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి ఉద్యోగులకు భరోసా కల్పించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తహసిల్దార్

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నీలకంఠ రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు నందు మధ్యాహ్నం భోజనాన్ని. చిట్లూరు డీలర్ షాపును .కొండవాండ్ల పల్లెలో పీజీఆర్ఎస్ నుంచి వచ్చిన అర్జీలను శుక్రవారం రామాపురం తాసిల్దార్ వెంకటేశులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నీలకంఠరావుపేట పాఠశాలలో విద్యార్థులు భోజనాన్ని ఆయన స్పష్టంగా పరిశీలించి మెనూ పకారంగా భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని పిల్లలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చిట్లూరు చౌక దుకాణం షాప్ నెంబర్.29 లో షాపును పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతలు ప్రకారంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డీలర్‌కు సూచించారు. అనంతరం హసనపురం పంచాయతీలోని కొండవాండ్లపల్లి కు చెందినా రైతు పిజిఆర్ఎస్ చేసిన ఫిర్యాదును రైతు ఇంటికి వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తామని తెలిపారు.

అధిక టన్నేజీతో బెంబేలు

ప్రధానంగా రెండు ట్రాన్స్ పోర్టుల నిర్వాహకులతో పాటు మరికొందరు యజమానులు ఓ ప్రభుత్వ శాఖకు ఒక్కో వాహనానికి నెలకు రూ 2500 నుండి రూ.3000 వేల వరకు ముట్ట చెపు తున్నట్లు తెలిసింది. ఈ శాఖకు సంబంధించిన కార్యాలయ అధికారి ఈ మొత్తాన్ని కొంతమంది ఉన్నతాధికారులకు సైతం పంచుతున్నట్లు సమాచారం. మరో ప్రభుత్వ శాఖకు ఒక్కో వాహనానికి నెలకు రూ. 6000 నుండి రూ. 8000 వేల వరకు ముట్ట చెపుతున్నట్లు తెలిసింది. అన్ని రకాల వాహనాలు కలిపి సుమారు 100 వరకు ఉంటాయని అంచనా. సదరు వాహనాల యజమానులు ఆ రెండు ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసు కొనేందుకు వీలుగా మొత్తం వ్యవహారాలను చక్కబెట్టేందుకుగాను ఓ వ్యక్తిని నియమించుకున్నట్లు సమాచారం. ఇతనికి ప్రత్యేకంగా ఒక్కో వాహనానికి నెలకు కొంత మొత్తాన్ని సదరువాహనాల యజమానులు సమర్పించుకుంటున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే వెళ్లిన ఫిర్యాదులు బుట్ట దాఖలు అవు తున్నాయన్న వాదన కూడా బలంగా ఉంది. తాజాగా ఇరువురు మహిళలు ఆర్‌టిపిపి సమీపంలో బూడిద రవాణా టిప్పర్ కింద పడి దుర్మరణం చెందిన ఘటన చర్చకు దారి తీసింది. అవినీతి ప్రభుత్వ శాఖల కారణంగానే ఇలా ఎన్నో ప్రాణాలు అనంత వాయువులో కలుస్తున్నాయి. ఇది ఇలా ఉండగా సదరు ప్రభుత్వ శాఖల అవినీతి, పనితీరుపై రాష్ట్ర సదరు శాఖల ఉన్నతాధికారులకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేయాలని కొందరు భావిస్తున్నట్లు సమాచారం.

చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్‌పై అవగాహన

విశాలాంధ్ర లింగాల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 1098 నెంబర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎలాంటి పరిస్థితుల్లో ఈ హెల్ప్‌లైన్‌కి కాల్ చేయాలో వివరించారు. చిన్నారులు ఎదుర్కొనే అత్యవసర సమస్యల పరిష్కారంలో ఈ నెంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చెపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ వెంకటలక్ష్మి, మహిళా పోలీసు గురు ప్రవీణ, అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ, శ్రీదేవి, వనజలక్ష్మి లు పాల్గొన్నారు.

పాత సైకం వారి పల్లి తాగునీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పాత సైకం వారి పల్లి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం స్థానికులతో కలసి అన్నమయ్య జిల్లా డిఆర్ఓ మధుసూదన్ కి వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం 15 సంవత్సరాల కిందట ప్రజలకు స్కీం బోరు వేయడం జరిగిందన్నారు అయితే సంవత్సరం నుండి వాటర్ రాలేదని కేవలం స్కీం బోరు 270 అడుగుల లోతు ఉన్నందున అందులో వర్షాలు లేనందున ఎండిపోయింది అన్నారు. కాబట్టి అదే స్కీమ్ బోరులో రీ బోర్ వేస్తే కచ్చితంగా త్రాగడానికి మంచి నీళ్లు వస్తాయని ఆయన తెలిపారు. అప్పుడు ప్రజలకు తాగినటి సమస్య ఉండదు అన్నారు. సంవత్సరం కాలం నుండి పంచాయతీ కార్యదర్శి కానీ మాధవరం గ్రామ సర్పంచ్ కానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు ఎన్నిసార్లు స్థానికులు చెప్పిన ప్రాధాయపడిన వినిపించుకోవడం లేదన్నారు

తాగునీటి కోసం వృద్ధులు పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు కనీసం మూగజీవాలకు పశువులకు త్రాగడానికి నీళ్లు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నాయి అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మంజూరు చేసి ప్రజల దాహాన్ని తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు సంవత్సరం కాలం నుండి ప్రజలు వ్యవసాయ బోరుబావిలు దగ్గరకు పోయి కిలోమీటర్ల దూరం నుంచి పడిగాపులు కాస్తూ కడవలతో నీళ్లు మోసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఈమధ్య కాలంలో వాటర్ ట్యాంకులు పంపుతున్నారే కానీ అందులో నీరు సరిగ్గా లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు అని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా పాత సైతం వారి పల్లి ప్రజలకు తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానికులు నాగరాజ, మణికంఠ, నడిపిరెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు సబ్సిడీతో అందిస్తాం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సచివాలయాల్లో రైతు సేవా కేంద్రంలో ఎరువులు కొరత లేకుండా ప్రభుత్వం సరఫరా చేస్తుందని యూరీయాను 50%, సబ్సిడీతో డీలర్లకు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం మండలంలో పర్యటించి చౌదరి వారిపల్లె గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి రైతుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వారితో మాట్లాడారు. జిల్లాలోని ఎరువులు కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని ప్రతి మండలంలో సచివాలయంలో ఉన్న రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులకు ప్రభుత్వ సబ్సిడీతోనే ప్రభుత్వం నియమించిన ధరలకే ఎరువులను ఇవ్వడం జరుగుతుందని ఒక ఎకరాకు ఒక బస్తా లెక్కన పంపిణీ చేస్తున్నామని రైతులకు అందరికీ అందుబాటులో సీజన్ వారీగా ఉంచుతామన్నారు. పోరుమామిళ్ల బద్వేల్ ప్రాంతాలను ప్రధాన ఎంఐ ట్యాంకులకు పూర్తిగా నింపి ఆయకట్టు భూములకు సాగునీరును అందిస్తున్నామని డీస్ట్రి బ్యూటరీ కెనాల నిర్మాణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వివరించిన ఇరిగేషన్ అధికారులతో కలిసి బ్రహ్మంగారిమఠం బ్రహ్మ సాగర్ నుండి అన్ని పిల్లకాలవ రైతులకు నీళ్లు వచ్చే విధంగా చూస్తామని వారికి తెలియజేశారు ప్రభుత్వం ఎరువులు సరఫరాలో ప్రత్యేకంగా చొరవ చూపిస్తుందని అన్నారు. అనంతరం రైతులకు ఎరువులనుపంపిణీ చేశారు. రైతులకు ఎరువుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని పంపిణీ విషయంలో డీలర్ చేతివాటని ఉపయోగిస్తే సీరియస్ యాక్షన్ ఉంటుందని వారికీ హెచ్చరికలు జారీ చేశారు,రైతులకు సకాలంంగా ఎరువులను పంపిణీ చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, కార్తీక్ మండల ఇన్చార్జి అభివృద్ధి అధికారి, వీర కిషోర్, మండల వ్యవసాయ అధికారి, ప్రవీణ్ పంచాయతీ సిబ్బంది గ్రామ రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభయ భవిత' బాలికల రక్షణ అవగాహన

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం అభయ భవిత' బాలికల రక్షణకై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అభయ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, జీవితం మనదే జీవం మనదే అనే భావనతో బాలికలు భద్రతగా ఉండేందుకు పది ముఖ్య సూత్రాలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళలు అప్రమత్తంగా ఉండడం, నిర్భయంగా జీవించడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 100 పోలీస్ హెల్ప్‌లైన్‌ను

సంప్రదించాలని సూచించారు. బాలికలలో ఆత్మస్థైర్యం, ధైర్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో అభయ భవిత బృంద సభ్యులు ఓ.ఎస్.వి ప్రసాద్,పి అంబేద్కర్, రత్నం స్కూల్ కరస్పాండెంట్ తలారి రత్నం, హెడ్‌మాస్టర్ సుబ్బయ్య, సోద్దల పెంచలయ్య, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, 430మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరికకు రంగం సిద్ధం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం బొజ్జావారిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని దాదివాండ్లపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. 24 వ తారీఖున ఆదివారం ఉదయం దాదివాండ్లపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీ సత్యనారాయణస్వామి ఆలయం పక్కన పెద్ద బహిరంగ సభ ఏర్పాటుకు నందలూరు సుబ్రమణ్యంరెడ్డి, సింగమాల రామసుబ్బారెడ్డి, చింతారెడ్డి గుండాల్ రెడ్డి,దొంతిరెడ్డి శివారెడ్డి, నందలూరు సుమంత్ కుమార్ రెడ్డి,అకేపాటి ప్రతాప్ రెడ్డి, తాళ్లపాక శిద్దేశ్వరరెడ్డి (చిన్న) అద్వర్యంలో

పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలన హయాంలో దాదివాండ్లపల్లి గ్రామానికి ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం రోడ్డు సౌకర్యం కల్పించమని అనేక మార్లు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు నిరసనగా పట్టుదలతో తెలుగుదేశంపార్టీలో చేరుతున్నామన్నారు.

విశాలాంధ్ర-బద్వేలు: మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి ఎత్తిరాజుపల్లి నందు ఫ్రైడే డ్రై డే నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, హెల్త్ అసిస్టెంట్ వీరిజనార్ధన రావు, శ్రీరాములయ్య వెంకటసుబ్బయ్య ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి ఇంటిలోని ఉపయోగించినటువంటి రిఫ్రిజిరేటర్, కూలర్లు, పాత టైర్లు కొబ్బరి బోండాలు పాత రోళ్ళ, మొదలగు వాటిని పరిశీలించి వర్షాకాలంలో వర్షాలు తీవ్రంగా పడుతున్న సందర్భంగా పై తెలిపిన వస్తువుల్లో నీటి

ఫ్రైడే డ్రై డే

నిల్వ ఉండటం వలన దోమ గుడ్డు పెట్టి లార్వా అభివృద్ధి చెంది పెద్ద దోమగా అభివృద్ధి చెంది ఇన్ఫెక్టెడ్ మనుషుల యొక్క రక్తాన్ని ఆడ దోమలు పిలిచి ఆరోగ్యవంతమైన మనసులను దోమ కుట్టినప్పుడు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా,,మెదడువాపు,బోధకాలు వ్యాధులు వచ్చునని పేర్కొనడమైనది. మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజన్లో వచ్చు అంటువ్యాధులైన డయేరియా అతిసారం దోమల ద్వారా అంటువ్యాధులను నివారించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనదని పేర్కొనడమైనది. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య మాట్లాడుతూ మాతృ సంరక్షణ శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీలుకు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి వ్యాధి నివారణలో ఉన్నటువంటి క్షయ వ్యాధి పోలియో గోరింత దగ్గు ధనుర్వాతము మొదలుకు వ్యాధులను నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు.

లైఔట్లను క్రమబద్ధీకరించుకోవాలి: మున్సిపల్ కమిషనరు రాముడు

విశాలాంధ్ర-పులివెందుల: పురపాలక సంఘం నందు అనుమతి లేని లేఔట్ లో ప్లాట్లు కొని, భవన నిర్మాణ అనుమతులు, బ్యాంకు లోను రాక ఇబ్బందులు పడుతున్న యజమానులకు ప్రభుత్వం వారు అనధికార లే-అవుట్ల క్రమబద్ధికరణ పథకము ద్వారా అటువంటి ప్లాట్లను లే-అవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనరు రాముడు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఎల్ఆర్ఎస్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో

ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ 30 నాటికి కనీసం ఒక్క ఫ్లాట్ అయిన ఆ లేఔట్ లో రిజిస్టర్ అయిన యెడల ఆ లేఔట్ క్రమబద్ధీకరణకు అర్హత అవుతుందన్నారు.

చమర్తికి అడుగడుగునా బ్రహ్మరథం

ఇంచార్జి హోదాలో మొదటిసారిగా రాజంపేటకు

పసుపు శ్రేణుల్లో పండుగ వాతావరణం

విశాలాంధ్ర-రాజంపేట : రాజంపేట నియోజకవర్గ ఇంచార్జిగా బుధవారం రాత్రి నారా చంద్రబాబు నాయుడు చమర్తి జగన్మోహన్ రాజును ప్రకటించిన నేపథ్యంలో ఇన్చార్జి హోదాలో విజయవాడ నుంచి మొదటిసారిగా రాజంపేట నియోజకవర్గంలో అడుగుపెట్టిన జగన్మోహన్ రాజుకు ఒంటిమిట్ట, సిద్దవటం నుండి రాజంపేట వరకు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. క్రేన్ల సాయంతో భారీ గజమాలలో వేశారు. అడుగడుగునా బాణాసంచా పేలుస్తూ, నృత్యం చేస్తూ, పుష్ప వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. చమర్తి రాకతో నియోజకవర్గంలోని పసుపు శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తమను సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరించి, ఆత్మీయత చూపించే చమర్తి జగన్మోహన్ రాజును ఇన్చార్జి గాని మించిన చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల్లోనూ, సార్వత్రిక ఎన్నికల్లోనూ టిడిపి సత్తా చూపుతామని తెలియజేశారు.

వక్ఫ్ భూమి పునరుద్ధరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని 24వ డివిజన్‌లో 300 ఏళ్ల నాటి అబూ హురైరా మస్జీదు వక్ఫ్ భూమి (సర్వే నంబర్ 267) మొత్తం 1.68 ఎకరాలు ఉండగా, కాలక్రమంలో పెద్ద భవనాల ఆక్రమణకు గురై, కేవలం 44 సెంట్లు మాత్రమే మిగిలింది. ఆ స్థలం కూడా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడంతోమసీదు కమిటీ సభ్యులు గత 20 ఏళ్లుగా పలుమార్లు అధికారులను, పాలకులను సంప్రదించినా పరిష్కారం కాకపోవడంతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిని శుక్రవారం సంప్రదించి వాస్తవాలు తెలియజేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారుల ద్వారా భూమి రికార్డులను పరిశీలించి, అది వక్ఫ్ ఆస్తి అని నిర్ధారించారు. అనంతరం ప్రత్యేక సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేసి, మసీదు ఆవరణంలో ఆ 44 సెంట్ల భూమిని కమిటీకి అధికారికంగా స్వాధీనం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి , మాధవి మాట్లాడుతూ "ప్రజల సమస్యల పరిష్కారం కోసం మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. కడప ప్రజల కోసం ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే పరిష్కారం చూపించటం మా ధ్యేయమని. ప్రతి ఒక్కరి న్యాయం కోసం కృషి చేస్తాం. మసీదు భూమిని పరిశుభ్రంగా ఉంచి, పచ్చదనం పెంపొందించేలా చెట్లు నాటాలని మసీదు కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ ఇన్‌చార్జ్ అశోక్ రెడ్డి, భూతి ఇన్‌చార్జ్ షారుక్, అబూ హురైరా మస్జీదు కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి బలవన్మరణం

విశాలాంధ్ర-సుండుపల్లె : చేతికొచ్చిన కుమారుడు బలవన్మరణం చేసుకుని విగతజీవిగా మారడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే రాయచోటికి చెందిన ఇమ్రాన్ బాషా తిమ్మసముద్రం గ్రామ సచివాలయంలో ఉద్యాన సహాయకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండేళ్ల క్రితం సోదరి కూడా మరణించడంతో తండ్రి మతిస్థిమితం కోల్పోయాడు. ఇప్పుడు కుమారుడు శవమై కనిపించడంతో ఆ తండ్రి బాధ వర్ణనాతీతంగా మారింది. ఆ తండ్రి ఆవేదన స్థానికులను కలిచివేసింది. మంచి ఉద్యోగం.. ప్రశాంతంగా జీవించాల్సిన యువకుడు ఇలా బలవన్మరణానికి పాల్పడటం కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. వృత్తి పట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని కోల్పోవడం జీర్ణించుకోలేకున్నామని సహోద్యోగులు తమ బాధను వ్యక్తం చేసి, సంతాపాన్ని తెలియజేశారు. కాగా ఇమ్రాన్ బాషా ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుంది.

చమర్తికి హార్థిక శుభాకాంక్షలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా ఎన్నికైన సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజుకు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేటలో హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, శివరామ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ ఎడమ కాలువ కుడి కాలువ ఉద్దేశించి ఇరిగేషన్ జిల్లా అధికారులతో కలిసి పరిశీలన చేపట్టిన జిల్లా కలెక్టర్, చెరుకూరి శ్రీధర్ మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కుడి కాలవ ఎడమ కాలవ కెపాసిస్ట్ పై అధికారుల ద్వారా అడిగి తెలుసుకుని ప్రస్తుతం బ్రహ్మ సాగర్ లో నీటిమట్టంపై ఇన్ ఫో వివరాలను కాలవ మ్యాప్ ద్వారా తెలుగు గంగ అధికారులు కలెక్టర్ కు ఎమ్మెల్యేకు తెలియజేశారు. రిజర్వాయర్ నుండి పోరుమామిళ్ల బద్వేల్ ప్రాంతాలకు ప్రధాన ఎంఐ ట్యాంకులు పూర్తిగా నింపి రైతులకు సాగునీరు రైతులకు అందిస్తామని, డిస్ట్రిబ్యుటరీ కెనాల్ నిర్మాణం చేపట్టాలీన అనవసరం ఉందని కాలువ మరమ్మత్తులు చేపట్టేందుకు అధికారుల ద్వారా చర్చించారు. ఈ బద్వేల్, మఠం,ప్రాంత ప్రజలకు సాగునీరు తాగునీరుకు కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని అప్పటిలో బ్రహ్మ సాగర్ నిర్మాణం చేయడం గొప్ప విషయమేనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, శాఖ జిల్లా అధికారి, వెంకట్రామయ్య, ఈఈ, మధుసూదన్ రెడ్డి,బద్వేల్ ఆర్డిఓ, చంద్రమోహన్, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్, కార్తీక్, మండల ఇన్చార్జి ఎంపీడీవో, వీర కిషోర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముడమాల పోలిరెడ్డి శ్రీయపురెడ్డి శ్రీనివాసులురెడ్డి సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్, యల్లటూరి, సాంబశివరెడ్డి కానాల మల్లికార్జునరెడ్డి మల్లెపల్లె సర్పంచ్ చిలుమల నారాయణ యాదవ్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పూజ శివ యాదవ్, తెలుగు గంగ జెఈలు, ఏఈలు, నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

టీచర్లు పాఠాలు చెప్పాలా ? ...

బోధనేతర పనులు చేయాలా?

-ఎస్టీయు జిల్లా నాయకులు శేఖర్ బాబు,సత్యనారాయణ

విశాలాంధ్ర -కలసపాడు : విద్యాశాఖ ప్రవేశపెడుతున్న రకరకాల బోధనేతర కార్యక్రమాలు బోధనకు తీవ్ర అడ్డంకిగా మారాయని ఎస్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ టీ యు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు పాఠశాలల యందలి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను ఎస్టీయూలో సభ్యులుగా చేర్పించడం జరిగినది. ఈ సందర్భంగా శేఖర్ బాబు, సత్యనారాయణ మాట్లాడుతూ రకరకాల యాప్‌లు, ఆన్లైన్ పనులు, శిక్షణా తరగతులు, తదితర బోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమతమవుతుంటే ఇది చాలదన్నట్లుగా ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా మూల్యాంకన పుస్తకాల పేరుతో మరో గుదిబండను ఉపాధ్యాయుల మెడకు చుట్టడంతో పిల్లలకు పాఠాలు చెప్పలేక, మూల్యాంకన పుస్తకాలు రాయలేక పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పన్నెండవ పి.ఆర్.సిని ఏర్పాటు చేసి ముప్పై శాతం ఐ.ఆర్‌ను ప్రకటించాలన్నారు.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏల లో కనీసం రెండు డి ఏ ల అయినా వెంటనే ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వ మెమో కు అనుగుణంగా 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింప చేయడంతో పాటు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఇటీవల జరిగిన బదిలీలలో బదిలీ కాబడి రిలీవర్ లేని కారణంగా అదే పాఠశాలలో పనిచేయుచున్న వారిని రిలీవ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు శివారెడ్డి,బాలరాజు నాయక్, బేబీ సరోజ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్యపై ఎంపీటీసీ సభ్యుడు ఫిర్యాదు

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం ఎంపీడీవో సభా భవనంలో శుక్రవారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరి గింది ఈ సమావేశంలో మండలంలోని బొగ్గుడి వారి పల్లి ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేక నా పురం గ్రామంలోని డంపింగ్ యార్డ్ కు మాధవరం,1 గ్రామానికి చెందిన రైతు కంచ వేశారని మండల అధికారులు ఎందుకు తొలగింపు చర్యలు చేపట్టలేదు అంటూ సభ దృష్టికి తీసుకెళ్లారు. డంపింగ్ యార్డ్ కట్టేటప్పుడు అధికారులు మార్కింగ్ ఎక్కడ ఇస్తున్నామో తెలీదా అంటూ అది ప్రభుత్వ స్థలమా లేక రైతుకు సంబంధించిన భూమి అంటూ ప్రశ్నించారు ప్రజలకు ఉపయోగపడే డంపింగ్ యార్డ్ చుట్టూ కంచ వేయడంపై అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చినా కూడా సమస్య పరిష్కారం కాలేదన్నారు. మాధవరం ఎంపీటీసీ శివయ్య మాట్లాడుతూ మాధవరం గ్రామంలోని పార్వతిపురం గంగమ్మ గుడి వద్ద ఉన్న మంచినీటి బోరు త్రాగునీరు ఏ ప్రాంతానికి వెళ్తున్నాయో తెలియదు అంటూ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి మండల ఉపాధ్యక్షులు, నారపు రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మెరువ, మల్లేశ్వరి ఎంపీటీసీ సభ్యులు శివయ్య చంద్రశేఖర్ రెడ్డి మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ తదితర మండల అధికారులు పాల్గొన్నారు.

దొంగ రికార్డులు సృష్టిస్తున్న

రెవెన్యూ అధికారులపై చర్యలు కరువు: సిపిఐ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలంలో దొంగ రికార్డులు సృష్టిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారులు విఫలమయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలం ముడమాల గ్రామపంచాయతీలోని చిన్నాయపల్లె గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన బత్తుల ప్రభాకర్ తండ్రి యాకోబు అనే వ్యక్తి 0.42 సెంట్లు ప్రభుత్వ పోరంబోకు పొలంలో 25 సంవత్సరాల పైబడి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే రీసర్వే జరిగే సమయంలో ఆ పొలంలో నేను 25 సంవత్సరాల నుంచి అనుభవంలో ఉన్నాను. నా పేరు ఆన్లైన్ చేసి పట్టా ఇవ్వండి. అని రెవెన్యూ అధికారులను అడగ్గా ఇది ప్రభుత్వ పోరంబోకు పొలము ఇది ఆన్లైన్ చేయడానికి కుదరదు అని చెప్పినారు. బత్తుల ప్రభాకర్ అనుభవంలో ఉన్న 0.42 సెంట్లలోని భూమిలో కొంత భాగం 0.28 సెంట్లు జాతీయ రహదారి విస్తరణలో పోయింది. దీనిపై కన్నేసిన రెవిన్యూ అధికారులు పక్కనే సర్వే నెంబర్ 326/2 లో 3.83 ఎకరాలు పట్టా కలిగిన గుడిమే పారి అజరయ్య అనువారికి 0.42 సెంట్లు ఆన్లైన్ చేయించడం జరిగింది. బత్తుల ప్రభాకర్ అనే వ్యక్తి 8 సార్లు స్పందనలో ఫిర్యాదు చేయగా ఇతనికి తప్పుడు రిపోర్టు ఇచ్చి గుడిమె పారి అజరయ్య పేరుమీద జాతీయ రహదారిలో పోయిన 0.28 సెంట్లు కు నష్టపరిహారం కొరకు జాతీయ రహదారి కార్యాలయంకు పంపినారు. ఇది పూర్తిగా రెవెన్యూ అధికారుల కనసన్నల్లోనే జరిగింది. కాసులకు కక్కుర్తి పడి బ్రహ్మం గారి మఠం మండలంలో వందల సంఖ్యలో దొంగ రికార్డులు సృష్టిస్తున్నారు. అదేవిధంగా ఎన్ హెచ్-67 మరియు గ్రీన్ ఫీల్డ్ హైవేలో పదుల సంఖ్యలో దొంగ రికార్డులు సృష్టించి ఆన్లైన్ చేసుకొని రాజకీయ నాయకుల జోక్యంతో ప్రభుత్వ సొమ్మును అడ్డంగా మింగేశారు. దొంగ రికార్డులు సృష్టించడంలో ఆన్లైన్ చేయించడంలో వీఆర్ఏలు వీఆర్వోలు ఇందులో అనుభవం కలిగివున్నారు. వారిపై కనీస చర్యలకు కూడా పై అధికారులు ఆలోచించడం లేదు. మిగతా అధికారులు కూడా వారితో కలిసి పేద ప్రజల రక్తాన్ని జలగల్లా పీడిస్తున్నారు. తహసిల్దార్ ఎవరైనా సరే చేపించే బాధ్యత నాదే అని ఒక అధికారి విచ్చలవిడిగా అక్రమ ఆన్లైన్లు దొంగ రికార్డులు సృష్టిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బి. మఠం మండలంలోని రెవెన్యూ అధికారులపై విచారణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని దళిత గ్రామాల్లో పర్యటించి ఎక్కడెక్కడ దొంగ రికార్డులు సృష్టించారు. ఆధారాలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి అధికారులను తొలగించే వరకు ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, చేజర్ల రవిలు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే చర్యలు : జిల్లా

విశాలాంధ్ర-రాయచోటి:జిల్లాలో రసాయనిక ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వ్యవసాయాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ యూరియా కొరత రానివ్వకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్వో మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులు బ్లాక్ మార్కెట్టుకు తరలించినా, తగినన్ని నిలువలు లేవని నివారించినా సంబంధిత సంస్థలపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.

స్థల వివాదం పరిష్కరిస్తాం: తహసీల్దార్

విశాలాంధ్ర-గాలివీడు: తలముడిపి శివాలయం స్థల వివాదాన్ని పరిష్కరిస్తామని తహసీల్దార్ భాగ్యలత, సిఐ కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ భాగ్యలత, సిఐ కొండారెడ్డి, ఎస్ఐ రామకృష్ణ సమక్షంలో ఇరువర్గాలను పిలిపించి చర్చించారు. వినాయక చవితి పర్వదినం అనంతరం సమస్యను పరిష్కరిస్తామని, అంతవరకు ఇరువర్గాలు సమయమనం పాటించాలని సూచించారు. ఇదే విషయమై బాధితులు ఇటీవల కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. జిల్లా అధికారుల ఆదేశాలతో శుక్రవారం ఇరువర్గాలతో భేటీ జరిపినట్లుగా సమాచారం. ఇదిలా వుండగా తలముడిపి పాపాగ్ని నదీ తీరాన సర్వే నంబర్ 533/1లో 5.24ఎకరాల భూమి ఉండగా, అందులో అత్యంత పురాతన శివలింగ, భ్రమరాంబిక ఆలయాలు కొలువై ఉన్నాయి. అదే చోట తమకు డికెటీ పట్టా ఇచ్చారని కొందరు అడ్డు తగలడంతో ఈ వివాదం తలెత్తినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కలికిరి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. శుక్రవారం మండలంలోని మేడికుర్తి పిహెచ్‌సి పరిధిలోని కొట్టాలలో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైయ్యారు. కాలానుగుణంగా వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా, చికున్ గున్యా అతిసారా, టైఫాయిడ్, కామెర్లు, కళ్ళ కలగ వంటి జబ్బులపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు సుధాకర్, టీచర్స్ శంకర, అజంతుల్లా, సిహెచ్ఓ చందు ప్రియా, ఏఎన్ఎమ్ మల్లీశ్వరి, ఆశా కార్యకర్తలు గంగాదేవి, ఆదిలక్ష్మి, 104సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వెలిగల్లులో నిమజ్జనాలు నిషేధం

- ప్రజలు సహకరించాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: వెలిగల్లు జలాశయంలో వినాయక విగ్రహాల నిమర్జనం నిషేధించినట్లు ఎస్ఐ రామకృష్ణ, ప్రాజెక్ట్ ఏఈ సాంబశివుడు పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వెలిగల్లు ప్రాజెక్ట్ శుద్ధ జలాలను రాయచోటి, గాలివీడు ప్రాంతాల కు తాగునీటి కోసం వినియోగిస్తున్నందున నిమర్జనాన్ని నిషేధించామన్నారు. అంతేగాక ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు త్వరగా నీటిలో కరగక అందులో ఉన్న రసాయనాలు విష వాయువులుగా మారి చేపలు, ఇతర జలచరాలు మృత్యువాత పడతాయన్న కారణంగా నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల చెరువుల్లో నిమజ్జనం నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

హనుమన్నా.. దర్శనభాగ్యం ఎప్పుడన్నా...

- నిర్మాణం ఆలస్యం, భక్తుల ఆవేదన
- నేడు చివరి శ్రావణ శనివారం

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీలోని గండిక్షేత్రం పురాతన చరిత్ర కలిగిన పవిత్ర పుణ్య క్షేత్రం. పురాణాల ప్రకారం, ఇక్కడ శ్రీరామ చంద్రుడు స్వయంగా సంచరించినట్లు, ఆయనే శ్రీ వీరాంజనేయస్వామి విగ్రహాన్ని రూపొందించినట్లు చెబుతారు. ఈ క్షేత్రంలో శ్రీ వీరాంజనేయస్వామికి భక్తులు గుండెల్లో గుడి కట్టుకున్నారు. ప్రతి మంగళ, శనివారాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా శ్రావణమాసంలో భక్తుల సందడి అధికంగా ఉంటుంది. ఈ ఏడాది శ్రావణమాసోత్సవాల సందర్భంగా ఐదు వారాల పాటు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. నేటి శనివారంతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. అయితే, నాలుగేళ్లుగా ఆలయ నిర్మాణం పూర్తి కాకపోవడం భక్తులను కలవరపెడుతోంది. 2023లో అభివృద్ధి పేరిట ఆలయ తలుపులు మూసివేయగా, ఇప్పటివరకు తెరవలేదు. ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అంజన్న విగ్రహానికే పూజలు జరుగుతున్నాయి.

రాజకీయ ఆరోపణలు

గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఆలయ నిర్మాణం ఆలస్యమైందని అధికార కూటమి నాయకులు ఆరోపిస్తుండగా, కూటమి ప్రభుత్వమే నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదని వైసీపీ నాయకులు ప్రతివిమర్శలు చేస్తున్నారు.

భక్తుల నిరీక్షణ

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుని, అనంతపురం జిల్లాలో సుపరిపాలన విజయోత్సవ సభ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నప్పటికీ, ఈ శ్రావణమాసోత్సవాల నాటికి ఆలయ నిర్మాణం పూర్తవుతుందన్న భక్తుల ఆశలు నీరుగారాయి. వచ్చే ఏడాది శ్రావణమాసం నాటికైనా ఆలయం పూర్తవుతుందా అన్న సందేహాలు భక్తుల్లో నెలకొన్నాయి.

భక్తుల కోరిక

గండి వీరాంజనేయస్వామి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని భక్తులు కోరుతున్నారు.

ఇంటికి వెళ్లాలంటే బురద తొక్కాల్సిందే

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: ఇంటికి వెళ్లాలంటే బురద తొక్కాల్సిందే ఈ సంఘటన మండలంలోని విసనకర్రవాండ్లపల్లి గ్రామంలో ఈ పరిస్థితి ఉంది. మండలంలోని రంగసముద్రం పంచాయతీ విసనకర్ర పల్లిలో సుమారు 200 కుటుంబాలు జీవిస్తున్నాయి. ప్రధానంగా జెండా మాను వీధిలో ఉన్న రోడ్డు మట్టి రోడ్డు కావడంతో చినుకు పడిందంటే చిత్తడిగా మారుతుంది. దీంతో ఈ మార్గం చిత్తడి చిత్తడిగా మరి బురద మయం అవుతుంది. దీంతో బురదలో ద్విచక్ర వాహనాలు జారి పడటం వంటి సంఘటనలు జరిగి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి సిమెంటు రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్: ఒంగోలు జిల్లాలో జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఒంగోలు కేంద్రంగా శనివారం నుంచి మూడు రోజుల పాటు మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అక్కడి నెల్లూరు బస్టాండు మున్సిపల్ మైదానం వద్ద నుంచి అద్దంకి బస్టాండు మార్కెట్ మైదానం వరకు భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరగనున్నట్లు వివరించారు. సిపిఐ ప్రముఖ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి వెంకట శివ, బాదుల్లా, మునయ్య పాల్గొన్నారు.

గ్రంధాలు.. మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపాలు

విశాలాంధ్ర-పులివెందుల: రామాయణం, భారతం, భాగవతం వంటి గ్రంథాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపాలని ఆధ్యాత్మికవేత్త డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బొందల దిన్నే గ్రామంలో నిర్వహించిన భాగవత సప్తాహం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమాలు మానవుడికి ప్రశాంతత కలిగిస్తాయని, భాగవతం ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, మోక్షాన్ని ప్రసాదిస్తుందని తెలిపారు. వ్యాసమహర్షి రచించిన మహాభాగవతాన్ని పోతన తెలుగులోకి అనువదించారని, ఈ కార్యక్రమానికి ప్రాచుర్యం కల్పించిన యాగంటి బాలకృష్ణారెడ్డిని అభినందించారు. నారాయణరెడ్డి, శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రహ్లాద రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈశ్వరయ్య, లలితమ్మ, సులోచన, విజయమ్మ, శివ లక్ష్మమ్మ, లక్ష్మీ భావన, నాగరాజు, రమణ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో హెచ్ఐవి అవగాహన క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆధ్వర్యంలో జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు హెచ్ఐవి అవగాహన క్విజ్ పోటీలు రాయచోటిలోని గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలేజీలో జరిగాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ రవి, వి. భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హెచ్ఐవి, సుఖ వ్యాధులపై అవగాహన, సురక్షిత పద్ధతులు, వివక్ష తగ్గించడం ఈ పోటీల లక్ష్యం. ప్రథమ బహుమతి ప్రతిభ జూనియర్ కాలేజ్ (రాయచోటి), రెండవ బహుమతి కృష్ణారెడ్డి సిద్ధార్థ కాలేజ్ (మదనపల్లి), తృతీయ బహుమతి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ (రాయచోటి) గెలుచుకున్నాయి. విజేతలకు క్యాష్ ప్రైజులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయబడతాయి.

విద్యార్థులపై దాడి హేయం

- ప్రిన్సిపల్, లెక్చరర్‌లను సస్పెండ్ చేయాలి
- ఆర్‌జెడి కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్: పెండ్లిమర్రి జూనియర్ కళాశాలలో విద్యార్థులపై దాడి చేసిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘ నాయకుడు డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ ఇందిరా, లెక్చరర్ సాయిరాం రెడ్డిలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పిడిఎస్‌యు, పిఎస్‌యు, ఏఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ జూనియర్ కళాశాల ఆర్జెడి కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. నాయకులు అంకన్న, సుబ్బరాయుడు, ఓబయ్యలు మాట్లాడుతూ పెండ్లిమర్రి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదనే నెపంతో లెక్చరర్ సాయిరాంరెడ్డితో కలిసి పెండ్లిమర్రి ప్రిన్సిపల్ ఇందిరా, సాయిరాంరెడ్డిలు దాడి చేశారు. ఈ ఘటన వీడియో రూపంలో కూడా వైరల్ అయ్యి 17 రోజులు కావస్తున్న స్వయాన ఇంటర్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా ఆదేశించిన ఇంటర్ జూనియర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబు, డివిఈఓ వెంకటేశ్వర్లు విచారణ జరపకుండా నిర్లక్ష్యం వహిస్తూ వారికే వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సురేంద్ర, యస్వంత్, ఉమా, యశ్వంత్, నరసింహ, వరుణ్ సందేశ్,విజయ్, రోహిత్, అబూబకర్ సిద్దిక్, హేమంత్, జోసెఫ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర గర్భవతులకు సుఖ ప్రసవం జరగాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలోని పిహెచ్ సి, యూపిహెచ్ సిలలో పని చేస్తున్న వైద్యులు సమీకృత ఎక్కువ ప్రమాదం కల గర్భవతుల జాడలను గుర్తించి వారికి సుఖ ప్రసవం అ య్యే విధంగా చూడాలని డిఐఓ డాక్టర్ ఉషశ్రీ కోరారు. రాయచోటి పట్టణం కె.రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా లోని పిహెచ్సి యుపిహెచ్ సిలలో పనిచేస్తున్న వైద్యులకు సమీకృత ఎక్కువ ప్రమాదం గల గర్భవతుల జాడలను గుర్తించి వారికి సుఖప్రదంగా ప్రసవం అయ్యేటట్లు చూడాలని కోరారు. మూడవ విడతలో భాగంగా రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందుకు గాను రాష్ట్ర రాజధానిలో శిక్షణ పొంది వారి ద్వారా జిల్లాలో పని చేస్తున్న వైద్యులకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించటంలో భాగంగా ఇటువంటి శిక్షణలు వైద్యులకు ఇస్తే ప్రమాద గర్భవతుల జాడలను గుర్తించి ఆరోగ్య పరిస్థితి నెలవారీగా ట్రాక్ చేసి సుఖ ప్రసవము అయ్యే విధంగా ఎలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శిక్షకులు డాక్టర్ కిజియా, డాక్టర్ లీల, వైద్యులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని పెద్దపల్లిలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి జయభరత్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీల గురించి వివరించారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభాకర్ రెడ్డి, రియా ఆగ్రో అధికారి పవన్, ఏరియా మేనేజర్ హరీష్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు, రైతులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్లు ఇవ్వకుండా పాత పెన్షన్లను తొలగింపా

- ప్రభుత్వం వెంటనే పునరాలోచించాలి
- వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్

విశాలాంధ్ర-చెన్నూరు: రాష్ట్రంలో కొత్త పెన్షన్లు ఇవ్వకుండా పాత పెన్షన్లను తొలగించడం ఎంతవరకు సబబు అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాది కాలంలోనే దాదాపు నాలుగున్నర లక్షల పెన్షన్లు తీసివేయడం జరిగిందని,15 సంవత్సరాలు నుండి పెన్షన్ తీసుకుంటున్న వారిని కూడా తొలగించడం దారుణమని ఎలాంటి పనులు చేసుకోలేని దివ్యాంగుల పెన్షన్లు తీయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వం దీనిపై పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకొని సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అర్హులైన అందరికీ పెన్షన్లు అందేటట్లు చూడాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ కేటగిరీలకు సంబంధించిన పెన్షన్లతో పాటు దివ్యాంగుల పెన్షన్లు కూడా తొలగించడం దారుణమని తల్లి తండ్రి లేక అనాధలుగా పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగుల పెన్షన్లు తొలగించడం బాధాకరమన్నారు. ఇలాంటి దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలో ప్రభుత్వం మరోసారి పునరాలోచించి దివ్యాంగులకు న్యాయం జరిగే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ వికలాంగులు, దివ్యాంగులు పెన్షన్లు ఇప్పుడిప్పుడే ఇచ్చినవి కావాని గత 15 సంవత్సరాల నుండి ఈ పెన్షన్లు పొందుతున్నారని అలాంటిది ఇప్పుడే వారి పెన్షన్లు తొలగించడం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దివ్యాంగులు వారి పెన్షన్లు తొలగించడంతో దిక్కుతోచని స్థితిలో వారు కుంటుకుంటూ ప్రభుత్వ కార్యాలయాల వెంబడి తిరగడం దురదృష్టకరమన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే దాదాపు నాలుగున్నర లక్షల పెన్షన్లు తీసివేయడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 50 సంవత్సరాలకి పెన్షన్ వర్తించే విధంగా కృషి చేస్తామని చెప్పిన ప్రభుత్వం, కొత్త పెన్షన్లు ఇచ్చే మాట దేవుడెరుగు కానీ ఉన్న పెన్షన్లు ఊడగొట్టడం జరిగిందని ఆయన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఇప్పటికే చెన్నూరు మండలంలోని దాదాపు 120 మంది దివ్యాంగుల పెన్షన్లు తొలగించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల ముందు నాటికి పింఛన్లు 66. 34 లక్షలు ఉండగా 2025 ఆగస్టులోకి వచ్చేసరికి ఇచ్చిన పెన్షన్లు కేవలం 62. 19 లక్షలు మాత్రమేనని తెలిపారు. దీనిపై పలు చోట్ల నిరసనలకు దివ్యాంగులు దిగడం వారి బాధను వ్యక్తపరచడం తో సగటు మానవునికి కూడా బాధ కలగడం జరిగిందని తెలిపారు. అలాంటిది ఈ విషయమై ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. దివ్యాంగులకు గత ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి పారదర్శకంగా పెన్షన్లు అందించిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. పెన్షనే జీవనాధారంగా భావించే కొంతమంది వృద్ధులు పెన్షన్లు ఆగిపోవడంతో ఆందోళనలకు గురై మరణించిన పరిస్థితి కూడా రాష్ట్రంలో ఏర్పడిందని ఇలా కూటమి ప్రభుత్వం వికలాంగులపై, దివ్యాంగులపై కక్ష సాధింపు చర్యలు మానుకుని వారికి పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్. సి.డి 4.0 ఫేస్-2 ట్రైనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-కడప: ఎన్.సి.డి. 4.0 ఫేస్-2 ట్రైనింగ్ ప్రోగ్రామ్ మెడికల్ ఆఫీసర్స్ కోసం జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కే నాగరాజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, జి.ఎం సి ప్రిన్సిపల్ డాక్టర్ జమున, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్ రావు, హెచ్.ఓ.డి.-ఎస్పీ ఎం మరియు ప్రోగ్రాం ఆఫీసర్ (ఎన్సిడీ / ఆర్బిఎస్కె) ప్రారంభించారు. కార్యక్రమంలో ఎప్పిడ మాలజిస్ట్ పాల్గొన్నారు.అదే సమయంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో శిక్షణ కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ (జమ్మలమడుగు డివిజన్), సూపరింటెండెంట్, డి.పి.ఎం.ఓ. - ఎన్.హెచ్.ఎం., ఆర్.ఎం.ఓ., సెకండరీ హెల్త్ డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ప్రారంభించారు.

శిక్షణల ప్రాముఖ్యత

నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్లు ముందుగానే గుర్తించి ప్రజల ప్రాణాలను కాపాడటం. మెడికల్ ఆఫీసర్స్ ద్వారా వి.ఐ.ఏ. టెస్ట్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, ఓరల్ ఎగ్జామినేషన్ లను సమర్థవంతంగా నిర్వహించడం. రెఫెరల్ సిస్టం ద్వారా అనుమానిత కేసులను తక్షణమే పై స్థాయి ఆసుపత్రులకు పంపడం. ఎన్సిడి పోర్టల్ లో డేటా నమోదు చేసి ఫాలోఅప్ బలోపేతం చేయడం. త్వరలోనే ఈ ఎన్.సి.డి. 4.0 శిక్షణ కార్యక్రమం ను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్టాఫ్ నర్సస్, స్టాఫ్ నర్సస్ మరియు ఏ. ఎన్. ఎం. కోసం కూడా నిర్వహించనున్నారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాదాలు

విశాలాంధ్ర- సిద్దవటం: పరమాత్మ సేవా వృధ్ధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు మండలంలోని కడపాయపల్లె మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి కుటుంబీకులు వృద్ధాశ్రమంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ దిక్కులేని వృద్ధులకు అన్నప్రసాదాలు మానవతా హృదయంతో వారికి ఆదుకోవాలని సంస్థ అధినేత రమణ సూచన మేరకు దాదాపు 60 మంది పైగా వృద్ధులకు మా మనవడు ధ్రుతిక్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని వృద్ధులకు ప్రైవేట్ వైద్యశాలలు స్పందించి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి సీజన్ వ్యాధులు రాకుండా మందు బిల్లలు ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ సంప్రదాయ శిల్పాల పరిశోధకురాలు వైవీయూ సందర్శన

విశాలాంధ్ర-కడప వైవీయూ: డిప్యూటీ కమాండెంట్ 168బి సీఆర్పీఎఫ్ బీజాపూర్ చత్తీస్గఢ్ రాష్ట్రాల ఆలయ ఐక్నోగ్రఫీ (సంప్రదాయ శిల్పాల) పరిశోధకురాలు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.షర్మిలరెడ్డి యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగాన్ని పరిశోధన నిమిత్తం సందర్శించారు. విభాగాధిపతి డాక్టర్ కె.మృత్యుంజయరావుతో కలిసి ఆలయాల ఐక్నోగ్రఫీ, ఆలయ నిర్మాణాల గురించి చర్చించారు. చారిత్రక పరిశోధన ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల పెయింటింగ్‌ను, ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి డాక్టర్ కె మృత్యుంజయరావు షర్మిల రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లలిత కళల శాఖ ఫ్యాకల్టీ చదలవాడ వెంకటేష్, చిన్న రాయుడు ఈరప్ప, వాసవి, చంటి, కె.రెడ్డి శేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల రక్షణ కోసం బేయర్ కామాలస్

విశాలాంధ్ర-కడప: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన అంతర్జాతీయ సంస్థ బేయర్ భారతీయ ఉద్యానవన రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వినూత్నమైన క్రిమిసంహారక మందు కామలస్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా బేయర్ యొక్క క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ ఆకు/ కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా నిర్వహించటంలో కామలస్ తోడ్పడుతుందన్నారు. ఇది ఉద్యానవన పంటల సాగులో అవసరమైన తోడ్పాటును అందిస్తుందని, భారతదేశంలోని కీలకమైన రాష్ట్రాలలోని ఖరీదైన కూరగాయల మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన కామలస్ ఆగస్టు 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలలో అందుబాటులో ఉంటుందన్నారు. భారతీయ కూరగాయల రైతులు, ముఖ్యంగా చిన్న కారు రైతులు, ఆకు/కాయ తొలిచే, రసం పీల్చే కీటకాల ముట్టడి నుండి అధిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారని, దీనికి తరచుగా పంటపై స్ప్రే చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇది, ఇప్పటికే ఉన్న ఉత్పత్తుల తగ్గుతున్న ప్రభావంతో కలిపి, ప్రత్యేక అవసరాల అంతరానికి దారితీస్తుందన్నారు. బేయర్ కామలస్ ఈ అంతరాన్ని ఒక వినూత్న ద్వంద్వ తరహా చర్యతో పరిష్కరిస్తుంది, ఇది కీటకాలు త్వరగా తినకుండా ఆపుతుందన్నారు. మొక్కను లోపల నుండి, వేర్లు, ఆకుల ద్వారా రక్షిస్తుంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది, పదే పదే స్ప్రేల అవసరాన్ని తగ్గిస్తుంది రైతులకు సమయం, ఇతర ఖర్చులు , శ్రమను ఆదా చేస్తుంది. కూరగాయల పెంపకందారులు, ముఖ్యంగా టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ, బెండకాయ పంటలను పండించే వారు, పంట ప్రారంభ దశలలో ఉపయోగించినపుడు కామలస్‌ను శక్తివంతమైన పరిష్కారంగా కనుగొంటున్నారన్నారు. భారతదేశ పోషక భద్రతా అవసరాలను తీర్చడంలో కూరగాయల పంటలు అత్యంత కీలకంగా ఉన్నాయని, ప్రపంచ ఎగుమతి ఆర్థిక వ్యవస్థలో దేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. కూరగాయల వినియోగం పెరుగుతున్న కొద్దీ, పంట ఉత్పాదకత, నాణ్యతను నిర్ధారించడం మరింత కీలకం అవుతుందన్నారు. కామలస్‌తో, టామా తదుపరి తరం పురుగుమందును తీసుకువచ్చాము, ఇది కీటకాల నిర్వహణను బలోపేతం చేయడమే కాకుండా భారతదేశం , ప్రపంచానికి స్థిరంగా, అధిక నాణ్యత గల కూరగాయల వాల్యూ చైన్ నిర్మించడంలో కూడా దోహదపడుతుంది.." అని అన్నారు.

సంక్షిప్త వార్తలు

అరటి తోటలు లాభదాయకం

విశాలాంధ్ర-వీరబల్లి: పెరటి తోటల పెంపకం ఎంతో లాభదాయకమని డిఆర్డిఏ వెలుగు ఏపీయం ఖాదర్ వలి అన్నారు. శుక్రవారం ఈడిగపల్లెలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచితంగా రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో కూరగాయల విత్తనాలు పంపిణీ చేసి, నాటించడం జరిగిందనారు. ప్రతి కుటుంభం ఇంటి అవరణంలో పెరటితోటలు పెంచాలన్నారు. పచ్చి మిరప, గోంగూర, మునగ, బెండ, వంగ, టమోటో, కాకర, బీర వంటి 15రకాల విత్తనాలు పంపిణీ చేసి, నాటించడం జరిగిందనారు. కార్యక్రమంలో సీసీ గంగాధరం ప్రకృతి వ్యవసాయ యూనిట్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఐసిఆర్పిలు స్వప్న, అనురాధ, ఐఎఫ్సి- సిఆర్పి జ్యోతి, మండల యాంకర్ పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రైల్వేకోడూరులోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలోని గుంజన ఏటి పక్కన అన్నదానం చేపట్టారు. భగవాన్ వెంకయ్యస్వామి 24వ ఆరాధన మహోత్సవం సందర్భంగా శుక్రవారం కీర్తిశేషులు సిరిమావిళ్ల సాలమ్మ గారి జ్ఞాపకార్థం భర్త సుబ్బరాయుడు నాయుడు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు, రాత్రి పల్లకి సేవ కార్యక్రమాలు మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారని వెంకయ్య స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గౌనూతల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గల్లా వెంకటరమణ, కోశాధికారి కారుమంచి చంద్రయ్య తెలిపారు. వెంకయ్యస్వామికి చింతల బ్రదర్స్ భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జ్ఞానగారి రఘురామయ్య, చింతల శివకుమార్, మోహన రంగయ్య, చీర్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కరువు నుంచి కాపాడండి

విశాలాంధ్ర-పెద్దమండ్యం: మండలంలో హంద్రీనీవా కాలువలను పరిశీలించిన కార్యక్రమంలో భాగంగా హంద్రీనీవా నీళ్లు వదిలినందుకు సీఎం చంద్రబాబుకి అభినందనలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిచర్ల మస్తాన్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ కరువు ప్రాంతం రాయలసీమకు హంద్రీ నివా చాలా ముఖ్యమన్నారు. ఇప్పుడు కుప్పం వరకు హంద్రీ నివా నీళ్లు తీసుకొని వెళ్ల డాన్ని హర్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కలిచర్ల మస్తాన్ రెడ్డి, మోహన, రెడ్డెప్ప నాయక్, రామ్మూర్తి నాయక్, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-రామాపురం: వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 27న వినాయక చవితి పురస్కరించుకొని ప్రత్యేక మండపా లు ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్ప నిసరిగా తీసుకోవాలని తెలిపారు. నిబంధన లు పాటిస్తూ పండుగను ప్రశాంత వాతావర ణంలో జరుపుకోవాలని సూచించారు.

ఒంగోలుకు బయలుదేరిన ఎర్రసైన్యం

విశాలాంధ్ర- పీలేరు: సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 28వ మహాసభలకు గాను. ఈనెల 23 నుంచి 25 వరకు సిపిఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో పీలేరు నుండి ఒంగోలు కు పెద్ద ఎత్తున ఎర్రసైన్యం శుక్రవారం బయలు దేరారు. ఈ మహాసభలకు పీలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

మదనపల్లె లో ఏసిబి సోదాలు

6

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లెలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. కర్నూలు జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసులో ఏఓ గా పని చేస్తున్న మూడే బాలు నాయక్ ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడన్న కేసులో పట్టుబడ్డాడు. దీంతో ఏసిబి అడిషనల్ ఎస్పీ విజయకుమారి ఆదేశాల మేరకు మదనపల్లె కురవంకలోని రవీంద్రనగర్ లో ఉన్న బాలునాయక్ కుమారుడు శ్రీకాంత్ నాయక్ ఇంట్లో అదేవిధంగా రామారావు కాలనీలో ఉన్న వియ్యంకుడు వాలేనాయక్ ఇంట్లో ఏసీబీ సిఐ హమీద్ ఖాన్ సిబ్బంది సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మదనపల్లెలో రెండు చోట్ల, రాయచోటి, తిరుపతి, కర్నూల్ ప్రాంతాల్లో ఏక కాలంలో సోదాలు చేపట్టామన్నారు. మదనపల్లెలో మాకు లభించిన కొన్ని కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తుది వివరాలను ఉన్నతస్థాయి అధికారులు వెల్లడిస్తారని తెలిపారు.

రేపటి నుండి అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం, : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు ఈ నెల 24వ తేది నుంచి 26 వ తేది వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అమీన్ పీర్ దర్గా శిష్య బృందం శుక్రవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉరుసు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా దర్గా ఉత్సవాలకు ఎమ్మెల్యేను సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ఉత్సవాలకు హాజరౌతామని స్పష్టం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా శిష్య బృందం సభ్యులు జాకీర్ హుస్సేన్, జోహార్, మోహిషిర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

విశాలాంధ్ర -పీలేరు : వైఎస్సార్సీపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాడేపల్లిలో జరిగిన వైఎస్సార్సీపీ ప్రచారవిభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను పూర్తి చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏ సమస్య ఎదురైనా సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి తెలిసేలా కార్యకర్తలు పని చేయాలని తెలిపారు.

నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ సందర్శించిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదన పల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లో బి.టెక్ రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) చదువుతున్న విద్యార్థులు తిరుపతిలోని నేషనల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చ్ లాబొరేటరీ సందర్శించారు. పారిశ్రామిక సందర్శన లో భాగంగా ఈ సంస్థను సందర్శించారు. ఇందులో భాగంగా వాతావరణ శాస్త్రాలు, ఉపగ్రహ కమ్యూనికేషన్, వాతావరణ అంచనా మరియు అంతరిక్ష సాంకేతిక అనువర్తనాల్లో అత్యాధునిక పరిశోధనలపై విద్యార్థులకు విలువైన అంతర్దృష్టులను అక్కడ విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ పారిశ్రామిక బహిర్గతం విద్యార్థులకు సైద్ధాంతిక అభ్యాసం మరియు ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి వీలు కల్పించింది, వాతావరణ పరిశోధన మరియు అంతరిక్ష అధ్యయనాలలో ఉపయోగించే అధునాతన సాంకేతికతల గురించి లోతైన అవగాహనను వారికి అందించింది అని, ఈ సందర్శన లో పాల్గొన్న అధ్యాపక బృందం ఎం. శ్రీ లక్ష్మీ ప్రీతి మరియు గౌతమ్ లు అన్నారు. విద్యార్థులను పరిశోధన, ఆవిష్కరణ మరియు సైన్స్ మరియు టెక్నాలజీలో భవిష్యత్తు కెరీర్‌లకు సిద్ధం చేసే ల తీర్పుటకు ఇది ఒక మంచి అవకాశం అని అన్నారు.

బ్రహ్మంగారిమఠంలో అభివృద్ధి పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో నియోజకవర్గంలో ఉన్నందున మఠాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిన్నటి సభలో అందరి సమక్షంలో చెప్పిన విషయం తెలియజేశారని ఆలయం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలియజేశారు. అందులో భాగంగానే బ్రహ్మంగారిమఠం ఆలయ సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఇప్పటికే అభివృద్ధి పనుల కునిర్మాణాకు శ్రీకారం చుట్టారని జరిగింది. భాగంగా ఎమ్మెల్యే బ్రహ్మంగారి మఠానికి అధికారులతో మాట్లాడి వెంటనే డ్రైనేజ్ అలాగే అభివృద్ధి పనులకు మార్క్ ఇచ్చి పనులు ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. అలాగే తొలగించిన షాపుల స్థానంలో వెంటనే మార్క్ ఇచ్చి పనులు ప్రారంభించే విధంగా చూడాలని ఆయన సంబంధిత అధికారులకు తెలిపారు. ఇప్పటికే షాపులు తొలగించి చాలా రోజులైందని అందువల్ల షాపుల యజమానులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల వెంటనే వారికి మార్క్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు గాను నాలుగు కోట్ల రూపాయల వరకు ఎస్టిమేషన్ వేసి బ్లూ ప్రింట్ తీసి కలెక్టర్ కు పంపిస్తున్నట్లయితే ఆయన వెంటనే మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు మండల టీడీపి అధ్యక్షులు సుబ్బారెడ్డి, సోమిరెడ్డి పల్లె సాకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరు సాంబశివారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ముడమాల పోలి రెడ్డి శ్రీ యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి పూజ శివ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజు హోటల్ ప్రారంభం

విశాలాంధ్ర-సుండుపల్లి : మండల కేంద్రంలో రాజు హోటల్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు శివ పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ రుచికరమైన నాణ్యమైన వంటలు ప్రజలకు అందించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, హోటల్ యజమాని శివకుమార్ రాజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె బుద్ధిని కొండలో 23వ తేదిన ఎలాంటి కార్యక్రమాలకు హైకోర్టు అనుమతి ఇవ్వలేదని తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, సిఐ కళా వెంకట్రమణ లు తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తహశీల్దారు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు తహశీల్దారు, సీఐ మాట్లాడుతూ మండలంలోని అంకిశెట్టిపల్లి పంచాయతీ, నల్లగుట్టలో మదనపల్లె కి చెందిన బాస్ నేతలు బుద్ధిని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని, బుద్ధుని కొండ అని నామకరణం చేసుకున్నారన్నారు. అయితే అక్కడ నెలన్నర క్రితం బుద్ధిని తల ధ్వంసం కావడంతో విఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అనంతరం కేసును కూడా ఛేదించడం జరిగిందన్నారు. అయితే బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులు దీనిపైన అతిగా స్పందించి నిరసనలు, దీక్షలు చేపట్టారన్నారు. నల్లగుట్టలో 23న బుద్ధిని నూతన విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టిస్తామని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారన్నారు. ఈ మేరకు అనుమతి కోరుతూ హైకోర్టు కూడా ఆశ్రయించారని, పరిశీలించిన కోర్టు వారి అనుమతిని నిరాకరిస్తూ కొట్టేసిందని తెలిపారు. ఆ ప్రదేశం ప్రభుత్వ స్థలం కావున అక్కడ ఎవరికీ ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

వినాయక చవితి ఉత్సవ కమిటీలతో సమీక్ష

విశాలాంధ్ర - బద్వేలు : రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్ డీఎస్పీ, మైదుకూరు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శుక్రవారం బద్వేల్ నందు ఈనెల 27వ తేదిన జరగబోవు వినాయక చవితి పండుగకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలను సూచనలను రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని మండలాల ఉత్సవ కమిటీ మెంబర్లకి అలాగే పీస్ కమిటీ మెంబర్స్ కి సమావేశం నిర్వహించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఉన్నటువంటి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఛైర్మన్ రాటకొండ గురుప్రసాద్, అధ్యక్షులు భాస్కర రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణప్ప, డైరెక్టర్లు రెడ్డెప్ప నాయుడు, నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శంకరయ్య, చంద్రయ్య, వెంకటరమణ నాయుడు, శంకరప్ప నాయుడు, చలపతి, రెడ్డెప్ప, శ్రీనివాస్ రెడ్డి, సరస్వతమ్మ, రాధికాబాయి, రామకృష్ణా రెడ్డి, రామచంద్రా రెడ్డి, లక్ష్మి నారాయణ, సూర్య నారాయణ, ముని గోపాల కృష్ణ, నాగేశ్వరరావు ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోరుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అనేక కార్యక్రమాలు మానవత ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. భాస్కర రెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థ ఉచితంగా శాంతి రథం మరియు ఫ్రీజర్ బాక్స్ లు అందించేయడం జరుగుతుందన్నారు. అలాగే వివిధ ప్రాంతాల్లో ప్రజలు కూర్చొని చేందుకు 40 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

సిపిఐ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు: సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 28వ మహాసభలకు ప్రతినిధిగా సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టివిఎల్ వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈనెల 23 నుంచి 25 వరకు సిపిఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయి ఈ మహాసభలకు పీలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొంటున్నారని టీవీఎల్ వెంకటేష్ తెలియజేశారు.

అక్కగార్ల గుట్టలో వెల్లువెత్తిన భక్త జనసందోహం

విశాలాంధ్ర- వాల్మీకిపురం: గండబోయినపల్లి గ్రామానికి చెందిన అక్కగార్లు గుట్టలో శ్రావణమాసం చివరి శుక్రవారం అక్కగార్లకు ప్రీతికరమైన మాసం అక్క గార్ల గుట్టలో ప్రతి ఏడాది శ్రావణమాసం అక్క గార్లకు పచ్చపోసే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరినకోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే అక్కగార్లకు ఇంటి నుంచి గుర్రాల ప్రతిమలు తీసుకొచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. ఉదయం నుండి అక్క గార్ల గుట్టలో భక్తులతో కిటకిటలాడింది. అమ్మవార్లను దర్శించుకుని తమమొక్కులను చెల్లించు కున్న వారు కోరికలు తీరాలని వరపడేవారిలో ఆలయ ప్రాంగణమంతా అక్క గార్ల నామస్మరణతో మారుమ్రోగింది. గ్రామం నుండి అక్క గార్లకు మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో భాజ భజంత్రీలతో ప్రత్యేకంగా అమ్మవారికి ఇష్టమైన గుర్రాల ప్రతిమలతో ఊరేగుతూ గుట్టకు చేరుకున్నారు. గుట్ట ఎటువైపు చూసిన భక్తులతో నిండిపోయింది. అక్కగార్ల గుట్టకు వచ్చిన భక్తాధులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేసి అన్నప్రసాద వితరణ కావించారు కార్యనిర్వకులు. శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు సద్దల చక్రపాణి,పులి సత్యనారాయణ రెడ్డి అమర్నాథ్ రెడ్డి, డీలర్ సత్యనారాయణ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, రమ ప్రకృతిక రైతు రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ గుర్రప్ప గంగిరెడ్డి సుధాకర్ రెడ్డి దొరబాబు రెడ్డి, శ్రీనివాసరెడ్డి గండబోయినపల్లి గ్రామప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొని అక్క గార్లకు మొక్కు చెల్లించుకున్నారు. వచ్చేది వచ్చే ఏడాది వరకు గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఉండేలా దీవించు తల్లి అని గ్రామప్రజలు అక్కగార్లను మొక్కుకున్నారు.

చమర్తి జగన్మోహన్ రాజుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట అసెంబ్లీ టీడీపీ ఇన్చార్జిగా నియమితులైన మొట్టమొదటిసారి అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగుపెట్టి చమర్తి జగన్మోహన్ రాజుకు సిద్దవటం మండలంలోని కమ్మపాలెం ఆంజనేయస్వామి గుడి నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు టపాసులు పేలుస్తూ చమర్తికి గజమాలతో శాలువాకప్పి సన్మానించి ఘన స్వాగతం పలికారు. సిద్దవటంలో ఉండే గంగమ్మ తల్లికి జగన్మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ టర్నింగ్ వరకు ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీ కొనసాగినది భాకరాపేట నందు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు మాధవరం శీతలగంగమ్మ తల్లికి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ మండల డిసిసి ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, యువ నాయకుడు రాజనాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, సీనియర్ తెలుగుదేశం నాయకుడు చెంచయ్య నాయుడు, సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య, ఉప సర్పంచ్ హిదాయతుల్లా, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్, మల్లు వెంకటసుబ్బారెడ్డి, లింగంపల్లి సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, జంగాలపల్లె సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు, తుర్రా ప్రతాప్ నాయుడు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస నాయుడు, ఎన్ఆర్జి చంద్ర, అవ్వారు రవిశంకర్, మహబూబ్ బాష, ఉపమండల అధ్యక్షుడు మాస బాలకృష్ణ, రాటాల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవిపట్నం రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని హోమస్‌పేటలో దేవిపట్నం రెస్టారెంట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని దేవిపట్నం రెస్టారెంట్ అధినేత గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం దేవిపట్నం రెస్టారెంట్‌ను సీ.రామాంజనేయుల రెడ్డి దంపతులు పూజ చేసి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ అధినేత గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేవిపట్నం రెస్టారెంట్‌ను ఉడిపి హోటల్‌లా కర్ణాటక మరియు రాయలసీమ రుచులు కలిపి అందజేస్తాం అన్నారు. ఉదయం అన్ని రకాల టిఫిన్స్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేయడం జరుగుతుందన్నారు. రకరకాల పచ్చళ్లు అలాగే కాఫీ గింజలతో తయారు చేసిన రుచికరమైన కాఫీని ప్రజలకు అందిస్తాం అన్నారు. రుచి, శుచి, శుభ్రత మా ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ.మిథున్ రెడ్డి విడుదలకోసం ఉలవల గంగమ్మ ఆలయంలో పూజలు

విశాలాంధ్ర- పీలేరు: అక్రమ లిక్కర్ కేసులో అరెస్ట్ అయి జైల్లో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి విడుదల కావాలని కోరుతూ మండలంలోని ఉలవల గంగమ్మ ఆలయంలో వైఎస్సార్సీపీ నాయకులు పూజలు నిర్వహించారు. శుక్రవారంచెందిన వైఎస్సార్సీపీ నాయకులు బయ్యారెడ్డిగారిపల్లెకు శ్రీనివాసులురెడ్డి, సి.ఎ. రాజశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 501కొబ్బరి కాయలు కొట్టి మిథన్రెడ్డి జైలు నుంచి విడుదల కావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కల్గిన పెద్దిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు బనాయించడం, వేధించడం రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వెంకటరమణనాయుడు, గోపి, మస్తాన్, చక్రపాణిరెడ్డి, మల్లికార్జునరెడ్డి. సుంకర చక్రధర్(చక్రి), మల్లికార్జున. మదనమోహననాయుడు. పి. ద్వారకనాథరెడ్డి, లోకనాథరెడ్డి, భువనేశ్వర్రెడ్డి. కాలనీ చిన్న, సహదేవ, బీబీజాన్, షారూ, ప్రభాకర్రెడ్డి, అంజి, మబ్బాష సుబానాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: సీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని త్రీటౌన్ సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విగ్రహాల ఏర్పాటు చేస్తున్న కమిటీ మెంబర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటుచేయు సభ్యులు ఆయా స్టేషన్ల పరిధిలో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యుత్ తీగల దగ్గర విగ్రహాలు ఏర్పాటుచేయరాదన్నారు. పండుగ ప్రారంభం నుండి నిమజ్జనం వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు చిన్న పిల్లలను తీసుకుపోరాదని అన్నారు. లైట్ ఫెయిట్ అవ్వకముందే నిమజ్జనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హనుమంత్ పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో టౌన్ బ్యాంక్

రూ.1.35కోట్ల ఆదాయం - టౌన్ బ్యాంక్ అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టౌన్ బ్యాంకను అభివృద్ధి పథంలో నడిపించడమే పాలకమండలి లక్ష్యం అని ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టౌన్ బ్యాంక్ సమావేశ భవణం నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం రూ.1.35కోట్ల ఆదాయంతో బ్యాంక్ ముందంజులో ఉందన్నారు. అలాగే బ్యాంక్ హెూల్డర్(డిపాజిట్ దారులకు) 10శాతం డివిడెంట్ ప్రకటించడం జరిగిందని, బ్యాంక్ అభివృద్ధి పథంలో పయనింపచేసేందుకు పాలకమండలి, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు బీ.ఎస్ మహమ్మద్ గౌస్, డైరెక్టర్లు వై.కుమార్ రెడ్డి, నందం సీతరామయ్య, కొత్తపల్లె కిశోర్‌కుమార్, పబ్బతి సురేష్, వేంపల్లె రాంభూపాల్ రెడ్డి, గంగాధర్, సి.సురేంద్రనాథ్ రెడ్డి, ఆళ్లగడ్డ విజయభాస్కర్ రెడ్డి, కె.ఖలీల్ బాష, బి.ఓబులరెడ్డి, కే.నాగేంద్ర కుమార్, కే.సూర్యనారాయణ రెడ్డితో పాటు ఖాతాదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించాలి

లోక్ అదాలత్ జడ్జి బాబా ఫక్రుద్దీన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వికలాంగులు సమాజంలో వెన్నుకబడకుండా అభివృద్ధి సాధించాలంటే సమాన అవకాశాలు కల్పించాలని లోక్ అదాలత్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ అంధుల ఉన్నత పాఠశాలలో "పర్పుల్ ఫెయిర్ 2025" కాంపోసిట్ రీహాబిలిటేషన్ సెంటర్ నెల్లూరు వారు జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగులు ఎదుగుదలకు అందరి సహకారము అవసరమని పేర్కొన్నారు. వీరి పట్ల బాధ్యతగా మెలగాలని తెలిపారు. సర్వ శిక్షా అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిత్యానంద రాజులు మాట్లాడుతూ తమ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. నెల్లూరుకు చెందిన సంస్థ కడపలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యతోపాటు నైపుణ్యాలు అందించడం ద్వారా స్వావలంబన సాధిస్తారని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే తమ లక్ష్యమని చెప్పారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాసవి క్లబ్ గవర్నర్ రాధాకృష్ణమూర్తి, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ మనిషికి ఆత్మవిశ్వాసం ముఖ్యమని పేర్కొన్నారు. దివ్యాంగులు వివిధ రంగాల్లో రాణించడం అభినందనీయమని తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వాసవి క్లబ్ ప్రతినిధులు, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, అల్ షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వాహకులు ఎస్ఎండి రఫీ, రాను మానసిక వికలాంగుల పాఠశాల హెచ్ఎం లలితమ్మ, వివిధ పునరావాస కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మేము ఉండగా ఎవరు అనాథలు కాదు

మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నందు 70సంవత్సరములు గల బొలిశెట్టి సుబ్బరాయుడు అనే వృద్ధుడు వృద్ధాశ్రమంలో మరణించగా అతనికి ఎవరూ లేకపోవడంతో ఆశ్రమం వ్యవస్థాపకులు సుబ్బరాయుడు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణరావును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి హిందూ స్మశాన వాటిక నందు హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూతను అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణరావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ముని, నరేంద్ర, కృపాఅగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, మైఖేల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లను సంప్రదించాలని కోరారు.

మిట్స్‌లో వ్యక్తిత్వ వికాస సెషన్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు యూనివర్సిటీ లోని మొదటి సంవత్సరము బి.టెక్ చదువుతున్న విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాస సెషన్‌ను నిర్వహించినారు. దీనికి వైజ్‌ఫోర్స్ మిషన్ శిక్షకుడు మరియు వ్యవస్థాపకుడు థామస్ జాన్ రోజ్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో థామస్ జాన్ రోజ్ ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచన మరియు ప్రభావవంతమైన కమ్యూనికేషన్‌ను మిళితం చేసే బలమైన వ్యక్తిత్వాన్ని నిర్మించడం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులను ప్రేరేపించారు. వ్యక్తిత్వ వికాసం అనేది బాహ్య ప్రదర్శన గురించి మాత్రమే కాకుండా, అంతర్గత విలువలు, క్రమశిక్షణ మరియు నిరంతర అభ్యాసం గురించి కూడా ఆయన అన్నారు. ఈ సెషన్ లో ఆయన భయాన్ని అధిగమించడం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడం, సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం మరియు వృద్ధి-ఆధారిత మనస్తత్వాన్ని కొనసాగించడంపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అంకితభావంతో పనిచేయాలని మరియు వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు స్థితిస్థాపకతను పెంపొందించుకోవాలని కూడా ఆయన వారిని ప్రోత్సహించారు. ఈ సెషన్ చాలా ఇంటరాక్టివ్‌గా ఉంది, విద్యార్థులు చురుకుగా పాల్గొని పోటీ ప్రపంచంలో విజయం కోసం వారి వ్యక్తిత్వాలను రూపొందించడంలో ఆచరణాత్మక అంతర్దృష్టులను పొందారు. కార్యక్రమం లో కో ఆర్డినేటర్ యూ విజయ లక్ష్మి, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రజాసానుకూల అవగాహనపై సదస్సు

విశాలాంధ్ర-రాయచోటి: రాజధాని కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రజాసానుకూల అవగాహనపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోష్ రావు హాజరయ్యారు. ఈ సదస్సుకు అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట, పీలేరు, మదనపల్లి డివిజన్ లలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అధికారులు ఎం స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ వినియోగదారులు మనకు దేవుళ్ళతో సమానమని తెలిపారు. వారికి మెరుగైన సేవలందించాలని విద్యుత్తును అంతరాయం లేకుండాలో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్, డిప్యూటీ, అసిస్టెంట్ ఇంజనీర్స్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో తనిఖీలు

విశాలాంధ్ర-రామాపురం: రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మలేరియా అన్నమయ్య జిల్లా అధికారి జయరామయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌ను రికార్డులు పరిశీలించారు డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం జరపాలని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. లార్వా సర్వేలను తనిఖీ చేశారు. వారి వెంట రవీంద్ర, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేఖనాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవదానం, ఎంపిహెచ్ఈఓ, ఆరోగ్య కార్యకర్తలు ఓబులేసు, రాజేంద్ర ప్రసాద్, క్రిస్టఫర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓట్లపైనే శ్రాద్ధా.. అభివృద్ధేదీ?

- అర్హులైన వికలాంగుల పింఛన్ తొలగింపు అన్యాయం
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ధ్రువ

విశాలాంధ్ర-వేంపల్లి: అధికార పార్టీ నేతలకు ఓట్ల కోసం ఉన్న శ్రద్ధ అభివృద్ధి, సంక్షేమంపై లేదని ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం పరిపాటిగా మారిందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ మండిపడ్డారు. అర్హులైన వికలాంగుల పింఛన్ తొలగించడం అన్యాయమని అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కుళాయమ్మని కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నేతలకు పోలింగ్ బూత్‌లపై ఉన్న శ్రద్ధ, నియోజకవర్గంలోని వేంపల్లె పంచాయతీ మీద లేకపోవడం సిగ్గుచేటన్నారు. పారిశుధ్య సమస్యలను పట్టించుకునే నాథుడే లేరంటూ మండిపడ్డారు. ఎంపిడివోని కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరామన్నారు. ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడారన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేంపల్లె అభివృద్ధి కోసం దీక్ష చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు రామాంజనేయరెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, రాఘవయ్య, వేమయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ ఎక్కువగా చూడడం వలన ఎక్కువ మందికి కంటి చూపు సమస్యలు తలెత్తుతున్నాయి. కంటి చూపు లోపిస్తుండడంతో తరగతి గదిలో విద్యార్థులు చదువు పట్ల పూర్తిగా ఏకాగ్రత చూపించలేక పోతున్నారని అన్నారు.

ప్రజా నాయకుడికి.. అడుగడుగునా ఘన స్వాగతం

- రాజంపేట నియోజకవర్గంలో చమర్తి పర్యటన విజయవంతం
- బ్రహ్మరథం పట్టిన టిడిపి నాయకులు కార్యకర్తలు
- పసుపు శ్రేణుల్లో నూతన ఉత్సాహం

విశాలాంధ్ర-రాజంపేట: ప్రముఖ విద్యావేత్తగా, సేవాగుణంలో దార్శనికుడుగా నియోజకవర్గ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పర్యటనకు అడుగడుగునా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జననీరాజనం పలికారు. రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జిగా పదవి బాధ్యతలను స్వీకరించి మొదటిసారి సిద్ధవటం మండలం నుండి రాజంపేటకు విచ్చేశారు. నియోజకవర్గ ప్రజలు సిద్ధవటం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రాజంపేటకు పర్యటన చేపట్టారు. భాకరాపేట నుంచి మాధవరం, ఒంటిమిట్ట, మండపం పల్లి, నందలూరు, బోయినపల్లి మీదుగా రాజంపేట పట్టణ కేంద్రంలోని బైపాస్ లో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్లమెంట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్మోహన్ రాజు నాయకత్వాన్ని బలపరిచారు. అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకానికి ఆయన అభివాదం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ తనకు ఇచ్చినటువంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాజంపేట నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో అభినందన సభను నిర్వహించి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ ఆరు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరుగునపడుతున్న జానపద కళా రంగం

విశాలాంధ్ర-తొండూరు: యాంత్రిక జీవనానికి అలవాటు చేసుకున్న తర్వాత జానపద కళా రంగం మరుగునపడుతోంది. ఈ కళలకు ఆదరణ తగ్గిపోవడంతో వాటిపై ఆధారపడి జీవన సాగించే ఎంతోమంది కళాకారులు నిరాశ్రయులవుతున్నారు.

ఆంధ్రుల వికాసంలో జానపద కళలు భాగమయ్యాయి.ఇవి జనజీవన సంస్కృతికి ప్రతిబింబాలు. జీవనసమరంలో సుఖదుఃఖాలను బాణీలుగా చేసుకొని వెలసిన జానపదాలు విజ్ఞాన, వినోదాలను పంచుతాయి. పాటలు, ఆటలు, నృత్యాలు, సామెతలు ఈ కోవకి వస్తాయి. గ్రామీణ ప్రాంతాలలో శ్రమజీవుల సృష్టి ఈ కళలు. వీటి లక్ష్యం కేవలం వినోదం, ఉల్లాసం అందించడం మాత్రమే కాదు. ఇవి మనిషిలో మానవీయ సంస్కారాన్ని పెంచుతాయి. శ్రమతో జీవితాన్ని మెరుగుపరచడం నేర్పుతాయి. అలాంటి ఈ జానపదాలను మరచిపోకుండా సరైన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 22న ప్రపంచవ్యాప్తంగా జానపద కళల దినోత్సవం జరుపుకుంటారు. ఈ రోజు ప్రజల సాంస్కృతిక సంపద, ఆచారాలు, సంప్రదాయాలు, కథలు, పాటలు, నృత్యాలు, వేషాలు, హస్తకళలు వంటి జానపద కళారూపాలను గుర్తుచేసుకుంటూ వాటి పరిరక్షణ, ప్రోత్సాహానికి అంకితం చేయబడుతుంది. జానపద కళలు అనేవి ఒక సమాజం ఆత్మను ప్రతిబింబిస్తాయి. పల్లెటూరి జీవన శైలి, కష్టసుఖాలు, పండుగలు, ఉత్సవాలు, ఆచారాలు, భకి భావాలు అన్నీ జానపద కళల్లో ప్రతిబింబిస్తాయి. ఇవి కేవలం వినోదమే కాకుండా, మన చరిత్ర, సంస్కృతి, సామాజిక విలువలపై ఆధారపడి ఉండే జ్ఞాన సంపద. మన భారతదేశం జానపద కళలతో అద్భుతంగా వెలుగొందుతున్న దేశం. బుర్రకథ, హరిదాసు, వేటి చెప్పకథ, ఊరమేళ, లంబాడి, బొమ్మలాట, కోలాటం, వేషప్రదర్శనలు, తాళ్ల చీర నృత్యాలు, కుందేలాట, బొమ్మమాల్లాట వంటి ఎన్నో ప్రత్యేక జానపద కళారూపాలు ఉన్నాయి. ఇవి తరతరాలుగా వస్తూ మన సంస్కృతిని నిలబెడుతున్నాయి.

జానపద కళల ప్రాధాన్యత

సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి. పెద్దల జ్ఞానాన్ని కొత్త తరాలకు అందిస్తాయి. వినోదం తోపాటు విద్యను కూడా అందిస్తాయి. దేశానికి ప్రత్యేకమైన గుర్తింపును తెస్తాయి. ఇప్పటి యాంత్రిక జీవన విధానంలో జానపద కళలు మరుగున పడిపోతున్నాయి. కాబట్టి ఈ ప్రత్యేక దినోత్సవం ద్వారా వాటి విలువను గుర్తుచేసి, పరిరక్షణకు కృషి చేయాలి. పాఠశాలలు, కళాసంస్కృతి సంస్థలు, ప్రభుత్వాలు, సామాజిక వేదికలు ఈ కళారూపాలను సంరక్షించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. జానపద కళలు మన సంస్కృతి మూలాలు, వాటిని పరిరక్షించడం మన బాధ్యత. ఎందుకంటే జానపద కళలే మన సమాజానికి జీవం, జాతికి జ్ఞానం అని చెప్పవచ్చు.